క్లుప్తంగా

నేత్రపర్వంగా పుష్పాభిషేకం



నెల్లూరు(బృందావనం): వేదాయపాళెంలోని కృష్ణ మందిరంలో కొలువైన రుక్మిణీ, సత్య భామ సమేత కృష్ణుడికి పుష్పాభిషేకాన్ని కనుల పండువగా శుక్రవారం నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలను మందిర ప్రధానార్చ కుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరి పారు. సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణాన్ని నిర్వహించారు. మందిర ధర్మ కర్త చిత్తూరు వెంకటేశ్వర్లు, కమిటీ నిర్వా హకులు వేణుబాబు, మాలకొండయ్య, సుబ్బ రామరాజు, వేలూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాములోరి ఉత్సవాలు

ఆత్మకూరు: చేజర్లలోని దక్షిణవీధిలో ఉన్న కోదండ రామాలయంలో శనివారం నుంచి రాములోరి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఉదయం కలశ స్థాపన, అంకురార్పణ, సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం, ఆదివారం ఉదయం సీతారా ముల కల్యాణం, మధ్యాహ్నం భక్తులకు అన్న దానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం పార్వేట, ఉట్టి మహోత్సవాన్ని జరపనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గానం అజరామరం



నెల్లూరు(బృందావనం): పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గానం అజరామరమని గాయకుడు పాటూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. నగరంలోని నర్తకి సెంటర్‌లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని కేతా అం కుల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళుల ర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి మిఠా యిలను అందజేశారు. శింగంశెట్టి మురళీమో హన్‌రావు, జయప్రకాష్ కనకరాజు, జనార్దన్, శీనయ్య, సత్యం, మహేష్, ఆనంద్, రఘురా మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి



మొక్కలు నాటుతున్న చందర్

నెల్లూరు (టౌన్): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునం దించాలని రవాణా శాఖ డీటీసీ చందర్ పేర్కొ న్నారు. నగరంలోని జిల్లా రవాణా శాఖ కార్యా లయ ఆవరణలో మొక్కలను నాటే కార్యక్ర మాన్ని శుక్రవారం చేపట్టారు. ఇన్‌చార్జి ఆర్టీఓ మురళీమోహన్, ఎమ్వీఐలు బాలమురళీకృష్ణ, బాబు, కార్తీక్ పవన్, రాంబాబు, గోపీనాయక్, సుందరరావు, రఫీ, రాములు, ఏఎమ్వీఐలు పూర్ణచంద్రరావు, స్వప్నిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం పాట నిర్వహణ



దుత్తలూరు: మండలంలోని నర్రవాడలో వెల సిన వెంగమాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో తాత్కాలిక అంగళ్లకు అద్దె వసూలు చేసుకునే హక్కు కోసం దేవస్థానం కార్యాలయ ఆవరణలో శుక్రవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. కలిగిరి మండలం తెల్లపాడుకు చెందిన గునిసెట్టి వెంకటరత్నం రూ.8 లక్షలకు హక్కులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఈఓ ఉషశ్రీ, కోవూరు గ్రూపు దేవస్థానాల కార్యనిర్వహణాధికారి సీహెచ్ కృష్ణప్రసాద్, సర్పంచ్ నాగయ్య, ఆలయ ఉప ప్రధాన అర్చ కుడు బెల్లంకొండ పెదభద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాడితో జీవనోపాధి

- పాడి పారిశ్రామపై రైతుల ఆసక్తి
- వ్యవసాయానికి అనుబంధంగా పశుపోష ణపై దృష్టి
- మండలంలో నిత్యం 30 వేల లీటర్ల పాల దిగుబడి



డెయిరీ ఫామ్‌లోని గేదెలు

పొదలకూరు : మండలంలోని రైతులు పాడి పరిశ్ర మపై ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయానికి అను బంధంగా అదనపు ఆదాయం సమకూర్చుకోవ డానికి పాడి పశువుల పోషణపై దృష్టి సారి స్తున్నారు. తద్వారా వ్యవసాయంలో నష్టాలొచ్చిన పాడి ద్వారా ఆదాయం పొందుతూ గట్టెక్కుతు న్నారు. ఇటీవల కాలంలో మండలంలో వరి సాగు గణనీయంగా పెరిగింది. దీంతో పశువుల మేతకు ఎండుగడ్డి పుష్కలంగా లభ్యమవుతోంది. మరో వైపు వర్షాలు పుష్కలంగా కురుస్తుండడంతో మేత పొరంబోకు భూముల్లో పచ్చిగడ్డి కూడా లభిస్తోం ది. ప్రస్తుతం పాల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రైవేట్ డెయిరీలు 10 శాతం వెన్న ఉంటే లీటర్ పాలకు రూ.82 వరకు చెల్లిస్తున్నాయి. దీంతో ప్రతి రైతు కుటుంబ పోషణకు పాడిని నమ్ముకుంటు న్నారు. రెండు పాడి గేదెలను మేపుకుంటే కుటుం బం ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుందని భావిస్తూ వాటిని పోషిస్తున్నారు. మరికొందరు రైతులు వ్యవసాయం కన్నా పాడిపరిశ్రమే మేలు అని భావించి డెయిరీ ఫామ్స్‌ను సైతం నిర్వహిస్తు న్నారు. మండలంలోని మరుపూరుకు చెందిన రైతులు ప్రతినిత్యం సుమారు రెండు వేల లీటర్ల పాలను వివిధ డెయిరీలకు పోస్తుండడం విశేషం.

మండలంలో పాల వెల్లువ

మండలంలోని ప్రతి గ్రామంలో పాడి గేదెలు ఉన్నాయి. తాటిపర్తి, మహ్మదాపురం, సూరాయపా ళెం, విరువూరు, నేదురుమల్లి, వెలికంటిపాళెం, తది తర పెన్నార్ డెల్టా గ్రామాల్లో పాడిపరిశ్రమ అధికం గా ఉంది. నీటి లభ్యత ఇక్కడ బాగా ఉండడంతో రైతులు పాడిని నమ్ముకుని ఆర్థికంగా నిలదొక్కుకుం టున్నారు. మండలంలో 26 వేల గేదెలు, 2,500 తెల్ల పశువులు(ఆవులు, ఎద్దులు) ఉన్నాయి. వీటిలో పాడి గేదెలు, ఆవులు సుమారు 10 వేల వరకు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతినిత్యం సుమారు 30 వేల లీటర్ల పాల దిగుబడులు వస్తున్నాయి. అం దులో 20 వేల లీటర్ల పాలను విజయ డెయిరీతో పాటు ప్రైవేట్ డెయిరీలకు పోస్తున్నారు. మిగిలిన 10 వేల లీటర్ల పాలను స్థానికంగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని తోడేరు, దుగ్గుంట, పొదలకూరులో నాలుగు ప్రైవేట్ శీతలీక రణ కేంద్రాలు ఉన్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి ఏజెంట్ల ద్వారా పాలను సేకరిస్తున్నాయి.



పాల సేకరణ కేంద్రం

ఇక్కడి నుంచి బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, తదితర ప్రాంతాల్లోని డెయిరీలకు ఎగుమతి చేస్తు న్నాయి. పాల ఉత్పత్తి పెరుగుతున్నా పాడి రైతు లకు గిట్టుబాటు ధరలు చెల్లిస్తున్నాయి. దీంతో గేదెల పోషణ ద్వారా రైతులు కుటుంబ ఖర్చులకు ఇబ్బంది పడకుండా జీవనం సాగిస్తున్నారు.

పీహెచ్‌సీల్లో కాన్పుల సంఖ్యను పెంచాలి



రికార్డులను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ

వెంకటాచలం: పీహెచ్‌సీల్లో కాన్పుల సంఖ్యను పెం చాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వలీ సూచించారు. మండలంలోని కసుమూరు పీహె చ్‌సీని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పీహెచ్‌సీ సిబ్బంది హాజరు, రోగుల వివరాలకు సంబంధిం చిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీపై రోగులకు నమ్మకం కలిగేలా వైద్యసేవలు అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. పీహెచ్‌సీలో వైద్య సేవలు సక్రమంగా అందిస్తే కాన్పులు పెరుగుతాయని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. అడాల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి వైద్యపరీక్షలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామసుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది రమేష్, రాజేశ్వరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన యూనిఫామ్



యూనిఫామ్‌ను భద్రపరుస్తున్న ఎంఈఓలు

కొడవలూరు: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు యూనిఫామ్ వచ్చేసింది. మండలంలోని 80 ప్రభుత్వ పాఠశాలల్లోని 3,936 మంది విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ బేళ్లు శుక్రవారం మం డలానికి చేరాయి. వాటిని ఎంఈఓలు జీ వసంతకు మారి, ఎస్ అంకయ్య స్వాధీనం చేసుకుని కొడవ లూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో భద్రపరి చారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ 2,084 మంది బాలురు, 1852 మంది బాలికలకు యూనిఫామ్ వచ్చాయని తెలిపారు. వాటిని ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం రోజునే విద్యార్థులకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఎంఈ ఓల వెంట సీఆర్‌ఎంటీలు ఎం దయాకర్, సీహెచ్ పెంచలరావు ఉన్నారు.

ప్రమాదకరంగా స్పీడ్‌బ్రేకర్లు



సూచిక బోర్డు లేకుండా ఏర్పాటు చేసిన స్పీడ్‌బ్రేకర్

పొదలకూరు: సాధారణంగా రోడ్లపై ప్రమాదాల నివారణకు స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేస్తుంటారు. అయితే మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్లపై ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన స్పీడ్‌బ్రేకర్ల కార ణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గ్రామాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాల వేగాన్ని నియంత్రించాలని స్పీడ్‌బ్రేకర్లను ఆయా గ్రామాల ప్రజలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే స్పీడ్ బ్రేకర్లను ఎత్తుగా నిర్మించడం, వాటి వద్ద ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఆయా రోడ్లపై కొత్తగా ప్రయా ణించే ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరుపూరు మెయిన్‌రోడ్డుపై ప్రమాదాలు జరగడంతో గ్రామస్తులు స్పీడ్‌బ్రేక ర్లను ఎత్తుగా ఏర్పాటు చేశారు. తర్వాత అవే స్పీడ్ బ్రేకర్లు ప్రాణాలను హరించాయి. దీంతో వాస్త వాన్ని గ్రహించిన గ్రామస్తులు స్పీడ్‌బ్రేకర్ల ఎత్తును తగ్గించారు. ఇలా ప్రతి గ్రామంలో ఒకటి నుంచి రెండు, మూడు ప్రాంతాల్లో స్పీడ్‌బ్రేకర్లు నిర్మించడం వల్ల ద్విచక్రవాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఆటోలు, బస్సులు నిలపడం లేదని అత్యుత్సా హంతోనూ స్పీడ్‌బ్రేకర్లను ఇష్టం వచ్చినట్లుగా నిర్మిస్తున్నారు. అవసరం లేని ప్రాంతాల్లో స్పీడ్‌బ్రే కర్లను తొలగించాల్సిందిగా సంబంధిత అధికారు లను వాహనచోదకులు కోరుతున్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



కొడవలూరు: బహుమతులు పొందిన విద్యార్థులు

కొడవలూరు: స్థానిక గ్రంథాలయంలో నిర్వహి స్తున్న వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగి సింది. గత నెల 15 నుంచి శుక్రవారం వరకు 24 రోజుల పాటు శిక్షణా శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, స్కిప్పింగ్, మ్యూజి కల్ చైర్, క్విజ్, పేపర్ క్రాఫ్ట్, డిక్టేషన్, తెలుగు, ఆంగ్ల పదాలు, నైతిక విలువలపై శిక్షణ ఇచ్చి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు శిక్షణ ముగింపు సందర్భం గా విశ్రాంత హెచ్‌ఎం వెంకయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రంథాలయా ధికారిణి రాజేశ్వరి మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విజ్ఞానం పెంపొందించుకోవడం అభినందనీయ మన్నారు.



బుచ్చిరెడ్డిపాళెంలో...

కోవూరు: బుచ్చిరెడ్డిపాళెంలోని గ్రంథాలయంలో గత నెల 15 నుంచి విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగి శాయి. చివరి రోజు విద్యార్థులకు ప్రతిభా, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరి యన్ మంజులత, సత్యనారాయణ, సుబ్రహ్మ ణ్యం, తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తత అవసరం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

కొడవలూరు: మలేరియాపై ప్రతిఒక్కరిలో అప్ర మత్తత అవసరమని వైద్యాధికారి ఎం రామకృష్ణ సూచించారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం లో భాగంగా మండలంలోని నార్తురాజుపాళెంలో కొడవలూరు పీహెచ్‌సీ సిబ్బంది శుక్రవారం అవ గాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటుతో మలేరియా సోకుతుందన్నారు. చలి, జ్వరం మలేరియా లక్ష ణాలు అని, అవి ఉంటే వెంటనే పీహెచ్‌సీలో సం ప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, కిడ్నీ, రక్త గ్రూపు, తదితర అన్ని రకాల పరీక్షలు పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్నాయని తెలి పారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చన్నారు. రాత్రి వేళల్లో దోమతెరలు ఉపయోగించడం ద్వారా దోమలతో సంక్రమించే వ్యాధుల బారి నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి బాలచంద్రబాబు, ఎస్‌యూఓ నాగరాజు, హెచ్‌వీ సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ స్నేహ, హెచ్‌ఏ సుధాకర్, ఏఎన్‌ఎం సలోమి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పైనాపురంలో ఆరోగ్య సర్వే



సర్వే నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

ముత్తుకూరు: మండలంలోని పైనాపురం పంచా యతీలోని దేవరదిబ్బ గిరిజనకాలనీ, వాగర్త దళితవాడలో నెలకొన్న అనారోగ్య పరిస్థితులపై జనవిజ్ఞాన వేదిక నాయకులు శుక్రవారం సర్వే చేపట్టారు. జేవీవీ హెల్త్ సబ్ కమిటీ కన్వీనర్, రామచంద్రారెడ్డి ఆస్పత్రి సీనియర్ డాక్టర్ శీనునా యక్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 20 మంది వాంతులు, విరేచనాలతో ఆస్పత్రి పాలై చికిత్స పొందు తున్నారన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేదిక జిల్లా అధ్యక్షుడు ఉదయభాస్కర్, కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయ కులు మాదాల రాము, విజయకుమార్, మోహన్ రెడ్డి, గడ్డం అంకయ్య పాల్గొన్నారు.

వినాయకుడికి పూజలు



నెల్లూరు సిటీ: బుజబుజనెల్లూరులోని బీజేపీ కాల నీలో కొలువైన లక్ష్మీగణపతికి పంచామృతాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను శుక్రవారం నిర్వ హించారు. అర్చకుడు రాజా ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదా నాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా దయాకర్ రెడ్డి, రమేష్, సుధాకర్ తదితరులు వ్యవహరిం చారు.

ఆంజనేయస్వామికి విశేష పుష్పాలంకరణ

ముత్తుకూరు: హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వీరాంజనేయస్వామి ఆలయం లో శుక్రవారం వాయుపుత్రుడు విశేష పుష్పా లంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సం దర్భంగా ఆంజనేయస్వామికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సం ఘం ఉభయకర్తగా వ్యవహరించింది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సీతారామపురం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూ ల్‌లో శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1996–2001 మధ్యన ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 23 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలు సుకున్నారు. వారంతా అప్పట్లో పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుని సం దడి చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలక రించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. అప్పట్లో వారికి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాప కులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజే శారు.

దోమలు వృద్ధి చెందకుండా చూడాలి



నెల్లూరు(అర్బన్): దోమలతో మలేరియా, డెం గీ ఎక్కువవుతాయని, ఈ క్రమంలో దోమలు వృద్ధి చెందకుండా చూడాలని జిల్లా మలే రియా నివారణాధికారి హుస్సేనమ్మ పేర్కొ న్నారు. మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దా మనే కార్యక్రమాన్ని ప్రగతినగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో గల అక్కచెరువుపాడు తదితర ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని చెప్పారు. మలేరియా నివారణ సహాయాధికారి నాగార్జునరావు, హెల్త్ సిబ్బం ది శ్యామ్‌సన్, శ్రీధర్, నందకుమార్ తదిత రులు పాల్గొన్నారు.

బాలచౌడేశ్వరికి విశేష పూజలు



ఆలయానికి ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలో బాలచౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి పదహారు రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పొంగళ్లతో ఊరే గింపుగా బస్టాండ్ సెంటర్‌లోని అమ్మవారి వేపచెట్టు వద్దకు చేరుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రి యులు కత్తిసాము ప్రదర్శించారు.

క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బా రెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబి రాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పౌష్టికా హారాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లా డారు. అసోసియేషన్ సభ్యుడు నందిమండలం బాలకృష్ణంరాజు సౌజన్యంతో కార్యక్రమాన్ని చేప ట్టామని వివరించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా గణేశ్ విగ్రహాల తయారీ



ముడిసరుకును దిగుమతి చేసుకుంటున్న తయారీదారులు



బొమ్మల తయారీలో నిమగ్నమైన కార్మికుడు

పొదలకూరు: వినాయక చవితి ఉత్సవాలకు గణేశ్ విగ్రహాల తయారీని ప్రారంభించారు. పట్టణం లోని పద్మావతినగర్‌లో హైదరాబాద్ నుంచి వచ్చిన తయారీదారులు విగ్రహాలను సిద్ధం చేస్తు న్నారు. పట్టణంలో దశాబ్ద కాలంగా వినాయకుని ప్రతిమలను తయారు చేసి అమ్ముతున్నారు. వినా యక చవితికి మరో మూడు నెలలు మాత్రమే సమయం ఉండడంతో తయారీదారులు రూ.ల క్షలు వెచ్చించి ప్లాస్టర్‌ఆఫ్ ప్యారీస్, రంపపు పొట్టు, టెంకాయపీచు, చెక్కలు, తదితర ముడిసరుకును కొనుగోలు చేసి బొమ్మల తయారీలో నిమగ్నమ య్యారు. ఏటా ఫిబ్రవరి లేదా మార్చి నుంచే బొ మ్మల తయారీ పనులు ప్రారంభించి జూన్‌లోగా పూర్తి చేస్తారు. అయితే ఈ ఏడాది బొమ్మల తయా రీలో కొంత జాప్యం జరగడంతో పనిలో వేగం పెం చారు. తొలి దశలో బొమ్మలను తయారు చేస్తు న్నారు. రెండో దశలో రంగులను అద్దడం ప్రారం భించి పండగనాటికి బొమ్మలను సిద్ధం చేస్తారు.